# ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 09 జులై , 2026 | పేజీలు : 7


## అప్పుల బాధతో రైతు మృతి



**ప్రజాపక్షం/రామన్నపేట** : ఇస్కిల్ల గ్రామానికి చెందినా మైల సరిత భర్త మైల సురేష్(32), తనకు ఉన్న ఒక ఎకరం పొలంతో పాటు ఇతర రైతుల వద్ద భూమిని కౌలుకి తీసుకోని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. పంట పెట్టుబడికి యూనియన్ బ్యాంకు మునిపంపుల నుండి అందజ రూ.5.5 లక్షలను , తన స్నేహితుల నుండి కొంత అప్పుగా తీసుకోని పెట్టుబడి పెట్టాడు. కానీ పంట దిగుబడి సరిగ్గా రాకపోవడంతో అప్పులు తీర్చలేక పోవడంతో భార్య భర్తలకు గొడవ రావడంతో ఒక సంవత్సరం క్రితం తన భార్య  ముగ్గురు పిల్లలను తీసుకొని పుట్టింటికి  వెళ్ళిపోయింది. మృతుడు మైల సురేష్ చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక బాధతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో తాడుతో ఇంటి పైకప్పు రాడ్డుకు ఉరివేసుకొని చని పోయాడని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సతీష్ గోపాతి తెలిపారు.

# ముగిసిన పదవీ కాలం

## పటేల్‌కు కార్పోరేషన్ చైర్మన్‌గా పదవి మరోమారు దక్కేనా?

**ప్రజాపక్షం/సూర్యాపేట** : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పటేల్ రమేష్ రెడ్డి 2018, 2023 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట శాసన సభ స్థానం నుండి టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. మాజీ మంత్రి, దివంగత సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టిక్కెట్ ఇవ్వడంతో అలకబూనిన పటేల్‌కు పార్టీ అధికారంలోకి వస్తే నామినేటెడ్ పదవీ ఇస్తామని పార్టీ అధిష్టానం హామీ ఇచ్చింది. దీనిలో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయనను తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియామకం చేస్తూ మార్చి 14, 2024లో ప్రభుత్వం ప్రకటించింది. ఈయన పదవీ కాలం బుధవారంతో ముగిసింది. దీనితో పటేల్ రమేష్ రెడ్డికి తిరిగి ప్రభుత్వం మరో మారు కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పిస్తుందా లేదా అన్న దానిపై పార్టీశ్రేణుల్లో పెద్దఎత్తున చర్చ సాగుతుంది. ఆయన అనుచరులు కొంతమంది తిరిగి ఏదో ఒక కార్పోరేషన్‌కు చైర్మన్‌గా నియామకం అవుతారని చెబుతుండగా మరికొంతమంది అవకాశం లేదని వాదన వినిపిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కార్పోరేషన్, ఫెడరేషన్లకు చైర్మన్‌గా కొనసాగిన వారికి తిరిగి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పినట్లు ప్రచారం సాగుతుంది. పార్టీలో పదవులను ఆశించి భంగపడ్డ సీనియర్ నేతలకు ఈ చైర్మన్ పదవులు కట్టబెట్టాలని చూస్తుందని మరికొంత మంది చెబుతున్నారు.

**చైర్మన్ గిరి చేజారితే పార్టీ పదవీ ఇస్తారా...**

పటేల్ రమేష్ రెడ్డికి మరోమారు కార్పోరేషన్ చైర్మన్



రాకుండా చేజారితే పార్టీ అధిష్టానం ఆయన సేవలను పార్టీకి ఉపయోగించుకునేలా ఏదైనా పెద్ద పదవీ ఇస్తుందా అనే చర్చ కూడా లేకపోలేదు. సూర్యాపేట నియోజక వర్గానికి పార్టీ ఇంచార్జిగా కొనసాగిన దివంగత నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అక్టోబర్ 2023లో మరణించడంతో నేటి వరకు ఆయన స్థానంలో ఎవరిని కూడా నియామకం చేయలేదు. ఇంచార్జి పదవీ కావాలని పటేల్ రమేష్ రెడ్డి మొదటి నుండి పట్టుబడుతున్నారు. దామోదర్ రెడ్డి తనయుడు, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తన తండ్రి మరణానంతరం నుండి నియోజక వర్గాన్ని వీడకుండా ఫుల్‌టైమ్ పార్టీ కోసం పనిచేస్తున్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే అన్ని తానై ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటి పారుదల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పార్టీ పెద్దదిక్కులా వ్యవహరిస్తున్నారు. ఇతను కూడా ఇంచార్జి పదవీ కోసం పట్టుబడుతున్నారు. దీనితో పార్టీ అధిష్టాన పెద్దలు కూడా ఏటూ తేల్చుకోలేక సాగదీస్తున్న పరిస్థితి.

**రాష్ట్రంలో 37 కార్పోరేషన్, ఫెడరేషన్ల పదవీ కాలం బుధవారంతో ముగిసింది. దీంతో ప్రభుత్వం ఈ కార్పోరేషన్, ఫెడరేషన్లకు నూతన చైర్మన్ల నియామకం చేయనుంది. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన రాష్ట్ర నాయకులు పటేల్ రమేష్ రెడ్డి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా కొనసాగారు. ఇతని పదవీ కాలం ముగియటంతో మరోమారు అవకాశం దక్కనుందా లేదా అన్న దానిపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతుంది.**



## ఎల్‌నినో దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు

### కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్,పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ ఇంజనీర్లతో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షపాతం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు నిర్ణీత సమయాల్లో తాగునీరు అందించాలని,ఆ సమయాలను ముందుగానే కాలనీ వాసులకు తెలియజేయాలని సూచించారు. నీటి సరఫరా పైపులైన్లలో లీకేజీలు లేకుండా ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షించాలని, లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో  స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి,ఈఈ నెహ్రూ నాయక్,ఎస్ఈ నాగేశ్వరావు, జాన్ నాయక్, మున్సిపల్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈలు,ఇంజనీర్లు హాజరయ్యారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు



### పిహెచ్‌సి రిపేర్లకు రూ.14.30లక్షలు : జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/నూతనకల్** : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతనంగా నిర్మిస్తున్న సబ్ సెంటర్ భవనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్యసేవలు, రికార్డుల నిర్వహణపై సిబ్బందిని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎన్ని ఏఎన్‌సి కేసులు నమోదయ్యాయి, పిహెచ్‌సిలో ఎన్ని డెలవరీలు చేశారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఫీవర్ సర్వే జరుగుతుందా, ఎన్ని జ్వర కేసులు నమోదయ్యాయి అని ప్రశ్నించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డు, లేబర్ రూమ్, ఫార్మసీ, మెడికల్ ఆఫీసర్ రూమ్, మీటింగ్ హాల్‌ను, మెడిసిన్ స్టాక్ రికార్డు, ఏఎన్‌సి రిజిస్టర్, బర్త్ ప్లాన్ రిజిస్టర్లను స్వయంగా తనిఖీ చేసి, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి శుభ్రతపై పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ అప్‌డేట్‌గా ఉండాలని ఆదేశించారు. పిహెచ్‌సి భవనం పరిస్థితిని గమనించిన కలెక్టర్ రిపేర్ల కోసం తక్షణమే రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటికి అదనంగా పిహెచ్‌సి వద్ద ఉన్న రూ.4.30లక్షల నిధులను కూడా భవన మరమ్మత్తులకే వినియోగించుకోవాలని సూచించారు. వెంటనే జెఏఎస్ మీటింగ్ నిర్వహించి పనులు ప్రారంభించాలని మెడికల్ ఆఫీసర్, పంచాయితీ రాజ్ ఏఈని ఆదేశించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవరావు, మెడికల్ ఆఫీసర్ ఆశ్రత రెడ్డి, సిహెచ్‌ఓ చరణ్, తహశీల్దార్ శ్రీనివాసరావు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

**భూహక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలి**

**ప్రజాపక్షం/నూతనకల్** : ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న రైతులకు భూహక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నూతనకల్ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. భూభారతి చట్టం 2025 ద్వారా అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతనకల్ మండలంలోని 9 గ్రామాలు, మద్దిరాల మండలంలోని 5 గ్రామాలు కలిపి మొత్తం 15 గ్రామాల్లో మొత్తం 2,960 ఎకరాలకు సంబంధించి సుమారు 1,780 మంది రైతులు లబ్ది పొందాల్సి ఉందని తెలిపారు. రీసర్వే ప్రక్రియ కొనసాగుతున్నందున గ్రామాల్లో బౌండరీ సర్వే, ప్రభుత్వ భూముల సర్వే, పట్టా భూముల విస్తీర్ణం వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. వీటికి సంబంధించిన డాక్యుమెంట్లను సిద్ధం చేసి, తదుపరి చర్యల కోసం నివేదికలు పంపాలని ఆదేశించారు. సర్వేపై రోజు వారి రిపోర్టులు అందించాలని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ 2026లో భాగంగా ఓటర్ల జాబితా రూపకల్పనపై కలెక్టర్ ఆరా తీశారు. మొత్తం 29,261 మంది ఓటర్లకు గాను, ఇప్పటి వరకు 8,116 మంది ఓటర్ల వివరాలను ఈసిఐ మొబైల్ అప్లికేషన్ ద్వారా డిజిటలైజ్ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన ఎన్యూమరేషన్ ఫారాలను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవరావు, తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ నిధులను మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** గ్రామాల అభివృద్ధికి కేంద్రం విడుదల చేసిన ఉపాధి హామీ నిధులను అన్ని గ్రామాలకు మంజూరు చేయాలని జాజిరెడ్డిగూడెం మండల సర్పంచులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఝాన్సీకి బిఆర్‌ఎస్ సర్పంచులు వినతిపత్రం అందజేశారు. మండలంలో 17 గ్రామపంచాయితీలలో 8 గ్రామ పంచాయితీలకు మాత్రమే సిసి రోడ్ల నిర్మాణం కోసం కోటి రూపాయలు విడుదల చేశారన్నారు. బిఆర్‌ఎస్ సర్పంచులు ఉన్న 9 గ్రామాల పట్ల అధికారులు వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వల్లపు గంగయ్య, కర్నాటి వెంకన్న, మేడి వీరస్వామి, బొడ్డు ఇందిరా సోమరాజు, నున్న యాదగిరి, అంకిరెడ్డి వీరాంజనేయులు, కలకోట్ల శైలేందర్, బానోతు సైదులు, కేలోతు కాంతమ్మ హరిలాల్ పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమం

**ప్రజాపక్షం/అనంతగిరి:** ఎన్యుమరేషన్ ఫారమ్‌లు పూరించే విధానం సంబంధిత అధికారులకు, బిఎల్‌వోలు తహసిల్దార్ కమాలకర్ వివరించారు. బుధవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహించబడుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ శ్రీధర్, సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, బిఎల్‌వోలు సుజాత, జ్యోతి, కొల్లు సుబ్బారావు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు



**ప్రజాపక్షం/చండూరు:** రైతులకు నాన్యమైన పత్తి ,వరి విత్తనాలు ఎరువులను మాత్రమే అమ్మాలని మండల వ్యవసాయ అధికారి మల్లేశం అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పలు విత్తన ,ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలో ఉన్న విత్తనాలు ,ఎరువుల నిల్వలను రికార్డులను పరిశీలించారు. అనంతరం మన గ్రోమోర్ , అగ్రో రైతు సేవ కేంద్రం ,శ్రీ వెంకటేశ్వర ఎరువుల దుకాణాలలో విత్తన నమూన సేకరించి నాణ్యత పరీక్షకు విత్తన పరీక్ష కేంద్రానికి పంపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ధేశించిన 7 రకాల సన్న వరి రకం విత్తనాలను రైతులకు అమ్మాలని వీటికి మాత్రమే ప్రభుత్వం బోనస్ అందిస్తుందని తెలిపారు.

## లోక్యనాయక్ జన్మదినం

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల బుధవారం బిఆర్‌ఎస్ మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జర్పుల లోక్యనాయక్ జన్మదినం పురస్కరించుకొని మండల నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో శివశంకర్, ఉప సర్పంచ్ శ్రీశైలం, పోల్యనాయక్ తండా సర్పంచ్ గోపాల్, ముందుదండ్ల సర్పంచ్ వెంట్రాం, మాజీ ఎంపిటిసి రాజు, శ్రీను, నరేష్, శేఖర్, రవీందర్, ఆంజనేయులు, బాలరాము పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సమగ్ర సవరణ సర్వేకు సహకరించాలి



**ప్రజాపక్షం/చండూరు:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు మండల ప్రజలు ,వివిధ పార్టీల నాయకులు సహకారం అందించాలని చండూరు ఆర్‌డిఓ శ్రీదేవి అన్నారు. బుధవారం చండూరు ఆర్‌డిఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆర్‌డిఓ శ్రీదేవి ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ శ్రీదేవి మాట్లాడుతూ చండూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల్లో నమోదు చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఈ సర్వే ప్రధాన లక్ష్యమని ఆర్‌డిఓ శ్రీదేవి అన్నారు. గ్రామ ,పట్టణ ప్రాంతాలలో బిఎల్‌ఓ లకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఈఆర్‌ఓ చండూరు మున్సిపల్ కమీషనర్ మల్లేశం , తహసీల్దార్ రమాకాంత్ శర్మ, మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య , కాంగ్రేస్ మండల అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి,కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు ఐతరాజు మల్లేశం , కోడి వెంకన్న, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ , బొడ్డు సతీష్ గౌడ్, డిడిపి ఎర్రజెల్ల లింగయ్య , కటకం రమేష్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 10 వరకు అభ్యంతరాలు తెలుపాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో గుర్తించిన 91 ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాలల యందు టీచర్లుగా, ఆయాలకు పనిచేసే వారి జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తెలుపాలని మండల విద్యాశాఖాధికారి, ఎక్స్‌అఫిసియో జిల్లా ప్రాజెక్టు అధికారి సమగ్ర శిక్ష అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల యందు పనిచేయుటకు సంబంధిత మండలముల నుండి అర్హత గల అభ్యర్థుల ద్వారా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మెరిట్, స్థానికత ఆధారంగా తాత్కాలిక మెరిట్ జాబితా, 1:3 జాబితా కూడా తయారు చేసి అట్టి జాబితాను ఈనెల 9, 10 తేదీల్లో ఆయా మండల కేంద్రాల్లోని మండల రిసోర్స్ కేంద్రాల్లో ఉంచుతారని వివరించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే తేది.10.07.2026 సాయంత్రం 5 గంటల లోపు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. తదుపరి అభ్యంతరములు స్వీకరించిన తరువాత సవరిస్తూ తేది. 11, 12 తేదీల్లో మరల జాబితాను ప్రదర్శిస్తారన్నారు. అందులో కూడా అభ్యంతరములు ఉన్నట్లయితే తేది.12.07.2026 సాయంత్రం 5 గంటల లోగా ఆయా మండల విద్యాధికారులకు ఆధారములతో సమర్పించాలన్నారు. ఆ తరువాత వచ్చే అభ్యంతరములను స్వీకరించబడవని స్పష్టం చేశారు.

## షీ టీమ్ అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ షీ టీమ్ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన షీ టీమ్ సీఐ మంజుల, ఎస్ఐ కె.వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు తెలుసుకోవాల్సిన మైనర్ డ్రైవింగ్ నిబంధనలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య వ్యత్యాసాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, అలాగే ప్రయాణ సమయాల్లో తీసుకోవాల్సిన ట్రావెల్ సేఫ్టీ జాగ్రత్తల గురించి పూసగుచ్చినట్లు వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చదువుతో పాటు సమాజంలో ఎదురయ్యే సవాళ్లను, విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్, కానిస్టేబుల్ కె.రాజేశ్వరి, ఉపాధ్యాయులు రవి శంకర్ రెడ్డి, బాలక్రిష్ణ, పరమేశ్వరి, నాగ లక్ష్మి, లావణ్య మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పిత్తాశయ రాళ్లకు శాశ్వత చికిత్స శస్త్రచికిత్స మాత్రమే




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పిత్తాశయ రాళ్ల సమస్య ప్రస్తుతం వయస్సు, లింగ భేదం లేకుండా అన్ని వర్గాల్లో పెరుగుతోందని, దీన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని యశోద హాస్పిటల్స్, సోమాజిగూడకు చెందిన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీమన్నారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని మనోరమ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ సమస్య ప్రధానంగా 40 ఏళ్లు దాటిన,అధిక బరువు ఉన్న, పలుమార్లు గర్భం దాల్చిన మహిళల్లో ఎక్కువగా కనిపించేదని తెలిపారు. ప్రస్తుతం పిల్లల నుంచి పెద్దల వరకు అందరిలోనూ గుర్తిస్తున్నామన్నారు. పిల్లల్లో జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం,తగినంత నీరు తాగకపోవడం, కొన్ని రక్త సంబంధిత వ్యాధులు కారణాలుగా ఉంటే, పెద్దల్లో బయట ఆహారం, అధిక కొవ్వు పదార్థాలు,అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒకేసారి ఎక్కువగా భోజనం చేయడం, ప్రసవానంతర మార్పులు పిత్తాశయ రాళ్లకు దారితీస్తున్నాయని వివరించారు.గ్యాస్ సమస్య,కడుపు నొప్పి, ముఖ్యంగా కుడివైపు పై పొత్తికడుపులో నొప్పి,వెన్నునొప్పి,కడుపు ఉబ్బరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. చికిత్స ఆలస్యం చేస్తే కామెర్లు, జ్వరం, ప్యాంక్రియాటైటిస్,సెప్సిస్ వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ మేనేజర్ ఉమేష్,అసిస్టెంట్ మేనేజర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## సర్ ప్రక్రియ విజయవంతంగా చేయాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని తన స్వగ్రామమైన కరివిరాలలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రీయలో బుధవారం స్వయంగా పాల్గొని ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తొలిసారి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్యుమరేటర్లకు ఎలాంటి సందేహం లేకుండా తమ వివరాలను తెలియజేసి గడువులోపు నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో ప్రతి ఓటర్ సర్ కార్యక్రమంలో పాల్గొని ఎన్యుమరేషన్ ఫారం నింపేలా ప్రజలకు బూత్ ఏజెంట్లు, పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించి ఈ ప్రక్రీయ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## స్ఫూర్తియాత్ర విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అమరవీరుల యాదిలో సూర్యాపేట జిల్లాలో రాష్ట్ర స్ఫూర్తి యాత్ర ఈనెల 9, 10 తేదీలలో జరుగుతున్న యాత్రను గొర్రెల, మేకల పెంపకందారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ వైద్యులు, మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో స్ఫూర్తియాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర జిఎంపిఎస్‌కు ఉందన్నారు. సంఘం పోరాట ఫలితంగా 559, 1016 వంటి జిఓలు సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మట్టిపెల్లి సైదులు, నాయకులు వజ్జె వీరయ్య యాదవ్, ఉప్పుల రమేష్, బయ్య మల్లికార్జున యాదవ్, మన్నె యాదగిరి, పులుసు సత్యం, శ్రీనివాస్, బాలరాజు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘ సంక్షేమమే లక్ష్యం

**ప్రజాపక్షం/నడిగూడెం:** విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు యలక వెంకటరెడ్డి జన్మదినంసందర్భంగా వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి, కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ గుండు అనంతరాములు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం పనిచేస్తుందని అన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎండి ఖలీల్ అహ్మద్, ఎల్.బాలాజీనాయక్, ఎండి ఇబ్రహీం పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/అనంతగిరి:** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిదిలో 2026 సంక్రాంతి పండుగ నుండి ప్రారంభం అయిన ప్రతి బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాత కొత్తూరు శ్రీనివాసరావు విజయ దంపతుల మనువడు చయునవ్ శ్రీహన్ జన్మదినం సందర్భంగా అన్నదానం ప్రారంభించారు. అన్ని దానాల కన్న అన్నదానం చాలగొప్పదని అన్నారు. దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలోట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, కుక్కడపు గోపాలకృష్ణ, గుగులోతు నాగరాజు, దండు రమేష్, బాణోతు శివాజీ, సాదె సైదయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, నర్సింహరావు పాల్గొన్నారు.





## ముమ్మరంగా ఓటర్ల మ్యాపింగ్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణ పరిధిలోని 5వ వార్డులో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగంగా సాగుతోంది. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌ల సూచనల మేరకు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 5వ వార్డు ఇన్‌ఛార్జ్ కేతావత్ జవహర్‌నాయక్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. వార్డు పరిధిలోని బూత్ లెవల్ అధికారులతో కలిసి ఇండ్ల వద్దకు వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, చిరునామాల సవరణ ప్రక్రియను పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అశోక్, వేణు, సైదులు, అభి పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ



**ప్రజాపక్షం/త్రిపురారం:** మండల పరిధిలోని నీలాయగూడెం గ్రామంలో రెండు రోజుల క్రితం నూతనంగా పెద్దమ్మ గుడి ఆలయమును ఏర్పాటు చేసి గ్రామ ప్రజలు ప్రారంభించారు. అదేవిధంగా బుధవారం వేద పండితులు కృష్ణమూర్తి, ఇతర పండితులు నడుమ పెద్దమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అంతేకాకుండా 3వేల మంది జనాభా కు అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ మధు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అవయవ దాత కుటుంబానికి ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఇటీవల పట్టణానికి చెందిన చింత మధు తన కుటుంబ పోషణ నిమిత్తం హైదరాబాద్‌లో కూలీగా పనిచేస్తూ ఒక కారు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ కాగా అతని కుటుంబ సభ్యులు కామినేని వైద్యశాలకు తన అవయవాలు దానం చేసి మృతి చెందాడు. కాగా అతని ముగ్గురు పిల్లలు ఇంటి పెద్ద మరణంతో చదువు భారం కాగా విషయం తెలుసుకున్న సూర్యాపేట స్పందన శరీర, అవయవ దాన సంస్థ చిన్నారుల విద్యకు బాసటగా నిలిచారు. బుధవారం మృతుడి కూతురు ఝాన్సీ స్థానిక నవోదయ పాఠశాలలో 9వ తరగతి చదువుతుండగా ఆమెకు వార్షిక ఫీజు నిమిత్తం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారం లింగారెడ్డి సమక్షంలో రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుండా రమేష్, మిట్టకోల కోటయ్య, కోశాధికారి పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రైతులు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. రైతు భరోసా నిధుల విడుదలను స్వాగతిస్తూ బుధవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటాలకు నల్గొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నల్లగొండ రోడ్డులో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ కార్యాలయంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా రైతు భరోసాను సకాలంలో రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్, 108 అంబులెన్స్, 104 ఆరోగ్య సేవలు, జలయజ్ఞం వంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి డా. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈకార్యక్ర మంలో నల్గొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్, ఎంపి సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల దుదిపాల శ్రీధర్‌రెడ్డి, నాయిని మాధవరెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, ఊట్కూరి వేమన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** వివిధ కంపెనీలు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు సూచించారు. టీఎస్ కేసి అండ్ ల క్ష్య ఫౌండేషన్ ఆద్వర్యంలో బుధవారం పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో నిరుద్యోగం మహిళలకు,విద్యార్థినిలకు ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను ఆకళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు ప్రారంభించి మాట్లాడుతూ నిరుద్యోగ మహిళలకు,డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థినిలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐసిఐసిఐ బ్యాంక్,టాటా క్యాపిటల్ లిమిటెడ్, కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్,పవన్ మోటార్స్ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్,ఎక్స్ఎల్ ఆర్ టాటా మోటార్స్,డిజిటల్ ఫాక్స్కల్,సన్ సాయి గ్రూప్ కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు.ఈజాబ్ మేళాకు 200 మంది హాజరు కాగా 80 మంది సెలెక్ట్ అయ్యారని వీరికి త్వరలోనే అపాయింట్మెంట్ లెటర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో టిఎస్ కెసి కోఆర్డినేటర్ ఈ.రాంరెడ్డి,ఆపరేషన్ ఆఫీసర్ యామిని,టీఎస్ కేసి మేనేజర్ ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# సిఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటం ఉన్న ప్లేక్సికి మండలపార్టీ నూతన అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా 9 రోజుల్లో రూ.9000 కోట్లు రైతుల అకౌంట్స్‌లో జమచేయడం జరిగింది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని కొనియాడారు. తదనంతరం దివంగత మాజీ ఉమ్మడిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు ఇటికాల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, సీనియర్ నేతలు పాశం సత్యానారాయణ, బాలెంల సైదులు, బొమ్మగాని లక్ష్మయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** రైతును రాజుగా మార్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమని, రైతులకు రైతు భరోస కోసం ఏకకాలంలో 9000 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని మోటకొండూరు మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రఘునాథరాజు అన్నారు. ఆయన బుధవారం మోటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుగ్గ కొముర‌య్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి,జిల్లా పార్టి కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మోటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగయ్య గౌడ్ పాల్గొన్నారు.





## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎస్‌టియు టిఎస్ కృషి

**ప్రజాపక్షం/త్రిపురారం :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎస్‌టియు టిఎస్ కృషి చేస్తుందని ఆసంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొనకంచి వీర రాఘవులు అన్నారు.బుధవారం మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందజేసి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల చరిత్రలో 80 వసంతాలు పూర్తి చేసుకున్న సంఘం విశిష్ట స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు ఎస్టియుటిఎస్ సభ్యత్వం స్వీకరించి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి రమేష్,జిల్లా కార్యదర్శి కొండగంచి వెంకటేశ్వర్లు,మండల విద్యాధికారి రమావత్ రవి,మండల శాఖ అధ్యక్షుడు కడారి శ్రీను,మండల ప్రధాన కార్యదర్శి రూపవతి బాలు మహేంద్ర,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.రామ్ సింగ్,అంబటి వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ కేంద్రాల్లో అందుబాటులో యూరియా నిల్వలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బుధవారం ఆళ్లగడపలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని, ఎరువుల నిల్వ కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఎం.ఋష్యేంద్రమణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సొసైటీ పరిధిలో రైతులకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆలగడప, అన్నారం, తడకమల్ల, తుంగపాడు కేంద్రాల పరిధిలో తగినన్ని యూరియా బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. మండలంలో ఈ యాప్ ద్వారా ఇప్పటివరకు 27,039 యూరియా బస్తాలను రైతులు బుక్ చేసుకున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ నాగయ్య, వ్యవసాయ, సహకార సంఘాల ప్రతినిధులు సైదులు, ప్రవీణ్, వెంకట్రాములు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవం నిర్వహించిన నేరేడుచర్ల పిహెచ్‌సి వైద్యులు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** 24 గంటల వైద్య సేవలతో అందుబాటులో ఉంటూ నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది మరోసారి తమ బాధ్యతను నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి పాలకవీడు మండలం శూన్యంపహడ్ గ్రామానికి చెందిన సైదానాయక్ భార్య సుజాత పురిటి నొప్పులతో అర్ధరాత్రి 1 గంటకు పిహెచ్‌సికి చేరుకుంది. విధుల్లో ఉన్న నర్సింగ్ ఆఫీసర్ ఉదయ శ్రీ వెంటనే విషయాన్ని వైద్యాధికారి డాక్టర్ పున్న నాగినికి తెలియజేయగ సమాచారం అందిన వెంటనే ఆసుపత్రికి చేరుకున్న డాక్టర్ నాగిని గర్భిణికి అవసరమైన పరీక్షలు చేసి 1.55 గంటలకు విజయవంతంగా సాధారణ ప్రసవం చేయించారు. సుజాత 3.5 కిలోల బరువున్న ఆరోగ్యవంతమైన మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారని, పిహెచ్‌సిలో 24 గంటల పాటు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. అర్ధరాత్రి వేళలో అప్రమత్తంగా స్పందించి ప్రసవం నిర్వహించిన డాక్టర్ నాగిని, నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ, సిబ్బంది సేవలను కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.





## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నోముల గ్రామంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొట్ట బత్తుల జయమ్మ వెంకటేశం మాట్లాడారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా జనరల్ ఫిజీషియన్,గైనకాలజీ,న్యూరాలజీ, కంటి పరీక్షలు,బ్లడ్ షుగర్,థైరాయిడ్,కొలెస్ట్రాల్,బిపి,ఈసిజి పరీక్షలు చేశారు.అవసరమైన వారికి మందుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోమటిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ ముసుకు స్టాలిన్ రెడ్డి,ప్రముఖ వైద్యుడు వై.మో హన్ రెడ్డి,లయన్స్ క్లబ్ ప్రతినిధులు,రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గేటు, స్టాండ్ బహుకరణ



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం అనుబంధంగా నిర్మించిన కళ్యాణ మండపంనకు చల్లా నాగమణి జ్ఞాపకార్థం చల్లా రత్నాకర్ సతీష్, సుజాత, రాణి, శ్రీలక్ష్మి సాయి, తేజ లు 40వేల రూపాయల విలువ చేసే గేట్, స్టాండ్‌ను బుధవారం దేవాలయ కమిటికి బహుకరించారు. ఈ సందర్భంగా దాతలను కమిటి సభ్యులు ఘనంగాసన్మానించాఌ. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు భవిడిశెట్టి వెంకటరత్నం, సభ్యులు వందనపు సూర్యప్రకాశ్ రావు, చెన్నూరు వెంకటేశ్వర్లు, కొండ వెంకట సత్యనారాయణ గుప్తా, వందనపు మోహన్‌రావు, గజ్జి అప్పారావు, దివ్వెల శ్రీనివాసరావు, ఆలయ పూజారి బివి వరదచార్యులు పాల్గొన్నారు.

## సర్ పక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/త్రిపురారం :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా సమయపాలనతో పూర్తి చేయాలని త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు.బుధవారం మండలంలోని త్రిపురారం,పెద్ద దేవులపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను ఆమె పరిశీలించారు.ఓటర్లు వివరాల నమోదు సమయంలో పూర్తి కచ్చితత్వం పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో త్రిపురారం,పెద్దదేవులపల్లి సర్పంచులు బైరం లక్ష్మి కృష్ణ,గుండబోయిన వెంకన్న, పంచాయతీ సెక్రెటరీ కోడి రెక్క రాజు,బిఎల్ఓ లు,అంగన్వాడి టీచర్ శైలజ,శివ పాల్గొన్నారు.



## పుస్తకాలే వ్యక్తిత్వ వికాసానికి పునాది




**ప్రజాపక్షం/నకిరేకల్ :** పుస్తక పఠనం వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దడంతో పాటు ఆలోచనా పరిధిని విస్తరించి విజ్ఞానవంతులుగా ఎదగడానికి దోహదపడుతుందని మరో తెలంగాణ ఉద్యమం రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు.బుధవారంనకిరేకల్ మండలం తాటికల్ ఉన్నత పాఠశాలలో పుస్తకం ప్రాముఖ్యత అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు.మూఢ నమ్మకాలను తొలగించడంలో,ఆలోచన శక్తిని పెంపొందించడంలో పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎంఈఓ మేకనాగయ్యమాట్లాడుతూ పాఠశాలల్లోని గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పుస్తకాల ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవాలని సూచించారు.ఈసందర్భంగా మంచి పుస్తకం సంస్థ ఆధ్వర్యంలో తాటికల్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి కస్తూరి ప్రభాకర్ 200 గ్రంథాలను బహుకరించారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, మోసంగి హరీష్ చంద్ర, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## సర్‌ను వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/చింతపల్లి :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తహసీల్దార్ విజయలక్ష్మి ఆదేశించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో జరుగుతున్న ఓటరు సవరణ కార్యక్రమాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. అదేవిధంగా ఘడియగౌరారం గ్రామాన్ని సందర్శించి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని పరిశీలించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరారవు తన ఎన్యుమరేషన్ ఫారాన్ని తాహసీల్దారుకు అందించారు. యాదగిరిరావు మాట్లాడుతూ ఓటర్ల నమోదులో పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు, ఆర్ఐ సునిత, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, జిపిఒ పాండు, సూపర్‌వైజర్, బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

## రోమా ఇండస్ట్రీస్ విస్తరణకు మెజారిటీ మద్దతు.....




**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపూర్లోని రోమా ఇండస్ట్రీస్ సాధారణ బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి కేంద్రం విస్తరణకు సంబంధించి బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణలో మొత్తం 21 మంది తమ అభిప్రాయాలు వెల్లడించారు. పరిశ్రమ విస్తరణకు 20మంది మంది అనుకూలంగా ప్రకటించారు. మిగుతా ముగ్గురు చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగకుండా చూడాలని పలు సూచనలు చేశారు. పరిశ్రమ విస్తరణకు మద్దతు తెలిపిన ఎన్జీవో ప్రతినిధులు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేయాలని ఆర్డీవో కృష్ణారెడ్డి కంపెనీ యాజమాన్యాన్ని కోరారు. దీనిపై రోమా ఇండస్ట్రీస్ అధినేత అనిల్ కుమార్ మాట్లాడుతూ, మలేషియా సాంకేతికతతో అత్యాధునిక యంత్రాల ద్వారా శాస్త్రీయ పద్ధతిలో బయోమెడికల్ వ్యర్థాలను శుద్ధి చేస్తున్నామని తెలిపారు. డ్రై ప్రాసెస్ విధానంలో నీటి వినియోగం లేకుండానే ప్లాంట్ను నిర్వహిస్తున్నామని, కాలుష్య నియంత్రణకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం పాండు, ఉపసర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, ఎన్. సత్యనారాయణ గౌడ్, పుట్ట విరేష్ యాదవ్, వివిధ గ్రామాల ప్రజలు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను తీర్చుకుంటూనే ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. దాదాపు 68 లక్షల మంది రైతులకు రూ.7,500 కోట్లకు పైగా ఇప్పటికే జమ చేశారని, మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఓయూ విద్యార్థి సదస్సును విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఈ నెల 22న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే బీఆర్‌ఎస్వీ రాష్ట్రస్థాయి ఓయూ విద్యార్థి సదస్సును విజయవంతం చేయాలని బీఆర్ఎస్వి నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం నకిరేకల్ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫీజు రీయింబర్సమెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బకాయిల చెల్లింపులో జాప్యం వల్ల వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గత 30 నెలలుగా విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు,విద్యారంగ పరిరక్షణ అంశాలపై జరిగే సదస్సుకు భారీగా హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి గోలి శివ ప్రసన్న కుమార్,రాష్ట్ర నాయకులు గాదె శివ,పెండెం సంతోష్,జిల్లా నాయకుడు సంపత్,వంగళ సాయి,ముక్కముల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/నకిరేకల్ :**విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ పిలుపునిచ్చారు.బుధవారంనకిరేకల్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్,నాయకులు శివ, శివమణి,జగన్,అరవింద్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### 10న విద్యాసంస్థల బంద్




**ప్రజాపక్షం/వేములపల్లి :** ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని,ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యశ్వంత్ డిమాండ్ చేశారు. ఈనెల 10న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి నాయకులతో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడారు.ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్,భాస్కర్,ఇస్మాయిల్, పవన్, జస్వంత్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సర్ అప్లికేషన్ ప్రక్రియ

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల వ్యాప్తంగా సర్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతున్నది.అధికారులు బిఎల్వోలు ప్రతి ఓటర్ నుంచి సర్ అప్లికేషన్ ఫామ్ ను ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయించడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో భాగంగా నీర్నంల గ్రామంలో సర్ ప్రక్రియ జిపిఓ లక్ష్మి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఎల్వోలు మంగమ్మ, సౌజన్య ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.



## స్టీల్ ప్లేట్ల పంపిణీ

**ప్రజాపక్షం/నందికొండ :** పైలాన్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న కె.సహదేవి బుధవారం విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. తన మామ వేల్పుల దేవదాసు, బావ వేల్పుల దాస్‌ల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పంపిణీ చేసిన స్టీల్ ప్లేట్లను మధ్యాహ్న భోజన కార్యక్రమంలో విద్యార్థులు ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. శేషు, ఉపాధ్యాయినులు ఎం.ప్రసన్న కుమారి,డి.నిర్మల కుమారి,బి.చైతన్యతో పాటు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన అంగడి రాజు ఇటీవల మరణించడంతో బుధవారం వారి కుటుంబానికి టిఎస్ఎంఎస్ 2017/18బ్యాచ్ విద్యార్థులు మానవతా దృక్పథంతో తమ వంతు సహాయంగా రూ. 12,500 ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో దార సతీష్, ప్రశాంత్, అరవింద్, పాల్సన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో బుధవారం తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసా నిధులు స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య చిత్రపటాలకు ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రాంరెడ్డి, వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు దశరథగుప్త పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ వేగవంతం

**ప్రజాపక్షం/డిండి;** ఎలక్షన్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని మండల తహశీల్దార్ హనుమంత్ శ్రీనివాస్‌గౌడ్ బిఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఏలకు సూచించారు. బుధవారం మండలంలోని తవక్లాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య బిఎల్‌వోలు, బిఎల్‌ఏలతో పాటు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది కలిసి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను నింపే ప్రక్రియను వేగవంతం చేశారు. ఒకే రోజు తవక్లాపూర్‌లో 300 ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిచేసినట్లు వారు తెలిపారు. మండలంలోని ఆయా బూత్‌లలో పనిచేస్తున్న బిఎల్‌వోలకు రాజకీయ పార్టీలు నియమించిన బిఎల్‌ఏలు ఆన్‌లైన్ ప్రక్రియలో సహకరించాలని తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఈకార్యక్రమంలో జైపాల్, శ్రీను, వెంకటేష్, అనిల్, శ్రీకాంత్, జిపివో రమేష్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు నార్కట్‌పల్లి బంద్ విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పట్టణ కేంద్రంలో గత మూడు సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు విస్తరణ పనులు మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు,వ్యాపారులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పనులు ఆలస్యం కావడంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటంతో పాటు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం,సంబంధిత అధికారులు వెంటనే గుర్తించి రోడ్డు విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆందోళన కార్యక్రమాలను చేపట్టాల్సి వచ్చిందన్నారు.ఈ నేపథ్యంలో నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా బుధవారం నార్కట్‌పల్లి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచారు.ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు చిరుమర్తి యాదయ్య,చింతపల్లి భయాన్న,వడ్డేపల్లి నాగరాజు, చెరకు పెద్దలు, లింగాల యాదయ్య,మరిది శివకృష్ణ,దుబ్బాక శ్రీధర్,కొప్పు శ్రావణ్,అల్లె పరమేష్,దోసపాటి విష్ణు మూర్తి,బొబ్బలి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచానికే పరిమితమైన దివ్యాంగులకు ప్రత్యేక శిబిరం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మంచానికే పరిమితమైన స్పైనల్ కార్డ్, కండరాల క్షీణత బాధితులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.గత సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాకు చెందిన స్పైనల్ కార్డ్ గాయాలు,కండరాల క్షీణత వ్యాధులతో పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులు,వారి సంరక్షకులు,కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ తరహాలో నెలకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన శిబిరానికి జిల్లాలోని నలుమూల మండలాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 30 మంది స్పైనల్ కార్డ్,కండరాల క్షీణత బాధితులు హాజరయ్యారు.శిబిరంలో వైద్యులు బాధితుల వైకల్య శాతం, ఆరోగ్య పరిస్థితి,అవసరమైన వైద్య సహాయం, సంరక్షణ అవసరాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం బాధితుల వివరాలతో కూడిన నివేదికలను సిద్ధం చేసి తదుపరి చర్యల కోసం హైదరాబాద్‌కు పంపారు.ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ మాతృనాయక్,డాక్టర్ విజయలక్ష్మి,జిల్లా సంక్షేమ అధికారి కె.వి కృష్ణవేణి,ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, బాలయ్య,సునీల్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్, కెజిబివిలను సందర్శన



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్, కేజిబివి పాఠశాలలను బుధవారం జిల్లా డిప్యూటి సిఈవో చిలుకూరి శ్రీనివాస్ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్‌లోని గత కొన్నేళ్లుగా నమోదైన ప్రగతి నివేదికలను, ఆర్థిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌ల పనితీరుతో పాటు క్రీడా సామాగ్రి లభ్యత, వాటి నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులు, మరుగుదొడ్ల పరిశుభ్రతను నిశితంగా పరిశీలించిసిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కేజిబివి పాఠశాలను సందర్శించి విద్యార్థినిలకు అందుతున్న వసతులు, భోజన సదుపాయాలపై పాఠశాల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి తో మాట్లాడారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం , విద్యా ప్రమణాల మెరుగుదలకు సంబంధించి ఆమెకు పలు కీలక సూచనలు చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల ప్రస్తుత స్థితిగతులను ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి అగ్గిరాములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాము, స్పెషల్ ఆఫీసర్ విజయ లక్ష్మి , సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## క్యాన్సర్‌కు భయపడొద్దు.. ఆధునిక చికిత్సలతో నివారణ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఒకప్పుడు ప్రాణాంతక వ్యాధిగా భావించిన క్యాన్సర్‌ను ప్రస్తుతం ఆధునిక సాంకేతికత సహాయంతో సమర్థవంతంగా నియంత్రించే పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రముఖ క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ బి. రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. మిర్యాలగూడలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ట్రూ బీమ్ హైపర్ సైట్ యంత్రం విశేషాలను వివరించారు.ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు క్యాన్సర్ చికిత్సలో కొత్త అవకాశాలకు దారితీస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స రెండింటిలోనూ సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రస్తుతం లిక్విడ్ బయాప్సీ వంటి పరీక్షల ద్వారా శరీరంలో వ్యాధి ఆనవాళ్లను ప్రారంభ దశలోనే గుర్తించడం సాధ్యమవుతోందని చెప్పారు.యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ట్రూ బీమ్ హైపర్ సైట్ యంత్రం క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా మార్చిందన్నారు. రోగి శరీరంలో ఉన్న ట్యూమర్ స్థితిని క్షణాల్లో గుర్తించి, అవసరమైన రేడియేషన్‌ను ఖచ్చితంగా అందించే సామర్థ్యం ఈ యంత్రానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సాయి కిరణ్, వైద్య రంగానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## జర్మనీ,స్విట్జర్లాండ్ అధ్యయన పర్యటన ఉన్నత విద్యకు కొత్త దిశ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** విద్యాసంస్థలు ప్రాంతీయ అభివృద్ధికి,సామాజిక న్యాయానికి,సమగ్ర సర్వాంగీణ పురోగతికి మార్గదర్శక శక్తులుగా ఎదగాలని ఎంజియు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు.తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన 35 మంది ప్రతినిధులతో కూడిన బృందం జూన్ 28 నుంచి జూలై 6 వరకు జర్మనీ స్విట్జర్లాండ్ దేశాలకు విద్యా అధ్యయన పర్యటనను విజయవంతంగా పూర్తి చేసిన ఈ సందర్భంగా బుధవారం విశ్వవిద్యాలయ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఉపకులపతి పర్యటన అనుభవాలను, ఉద్దేశాలను వివరిస్తూ ఈపర్యటనలో యూనివర్సిటీ ఆఫ్ గోట్టింగెన్, మ్యూనిక్,మెర్సిడెస్‌బెంజ్ సెంట్రల్ ఫసిలిటీ సెంటర్, యూనివర్సిటీ ఆఫ్ ఆఖెన్,ఓస్ట్రాలియా యూనివర్సిటీ వంటి అంతర్జాతీయ ఖ్యాతి గల విద్యాసంస్థల సందర్శన ద్వారా ఉన్నత విద్య, పరిశోధన, వినూత్న బోధన పద్ధతులు,పరిశ్రమవిద్యా భాగస్వామ్యపై పరిశీలించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి,ఆచార్య ఆకుల రవి,ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవి, డాక్టర్ వై ప్రశాంతి,మారం వెంకట రమణారెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేయాలి



**ప్రజాపక్షం/తిప్పర్తి :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఆయన మండల కేంద్రంలోని తిప్పర్తి పీహెచ్‌సీ,ప్రభుత్వ పాఠశాల హాస్టల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిప్పర్తి పీహెచ్‌సీ పరిధిలో 26 గ్రామ పంచాయతీలకు చెందిన 20 వేలకు పైగా ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు.పెరుగుతున్న జనాభాకు ప్రస్తుతం ఉన్న వైద్య సదుపాయాలు సరిపోవడం లేదన్నారు. ఆస్పత్రిలో బీసీ హాస్టల్ భవనాన్ని తాత్కాలికంగా వినియోగిస్తున్నారని,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే ఆస్పత్రిని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

## ప్రతి ఇంటికి,ప్రతి వార్డుకి రక్షకుడు సిసిటివి కెమెరా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నేరాల నివారణ,ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ. రాజశేఖర్ రెడ్డి అన్నారు.జిల్లా ఎస్పి శ్రీ శరత్ చంద్ర పవార్ పిలుపు మేరకు, డిఎస్పి కె.శివరామ్ రెడ్డి పర్యవేక్షణలో 28వ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 26 సీసీటీవీ కెమెరాలను ఆయన బుధవారం ప్రారంభించారు.ఈకెమెరాల ఏర్పాటుకు స్థానిక కార్పొరేటర్ సహకరించారు.సీసీటీవీ కెమెరాల ద్వారా దొంగతనాలు,చైన్ స్నాచింగ్‌తో పాటు ఇతర నేరాలను అరికట్టడం, నేరస్తులను వేగంగా గుర్తించి చట్టం ముందు నిలబెట్టడం సులభమవుతుందని తెలిపారు.ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో,ప్రతి వార్డులో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు నేటి పరిస్థితుల్లో అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సైదులు,వెంకట్ నారాయణ,లచ్చిరెడ్డి,ఏఎస్ఐ వెంకటేశ్వర్లు,స్థానిక కార్పొరేటర్ దేవుని వెంకన్న,కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని కాటేపల్లిలో ఇటీవల లారీ ప్రమాదంలో మరణించిన గంధమల్ల పాండు కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితమ్మ సహకారంతో 50 కిలోల బియ్యం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి సహకారంతో రూ.5 వేలు ఆర్థిక సహాయంగా గ్రామ పచ్చిమట్ల జయమ్మ మాదార్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పడమటి రాంరెడ్డిల ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి పాల్గొన్నారు.

# ఆర్డర్స్ తీసుకున్న ప్రీ ప్రైమరీ ఉద్యోగులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ గా మండల కేంద్రానికి చెందిన బోయిని భాగ్యలక్ష్మి, కేర్ (ఆయా)గా తొలిచుక్క ఎంపిక అయ్యారు.కాగా నూతనంగా ఎంపిక అయిన అభ్యర్థులు బుధవారం ప్రధాన ఉపాధ్యాయులను కలిసి ఆర్డర్స్ తీసుకున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన సతీష్ పవన్



**ప్రజాపక్షం/భువనగిరి :** హార్దిక శుభాకాంక్షలు భువనగిరి మండలం చందుపట్ల పిఏసిఎస్ చైర్మన్గా నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జిలుగు సతీష్ పవన్ మంగళవారం హైదరాబాద్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి పువ్వులు బొకేను అందజేశారు. చందుపట్ల సహకార సంఘం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తూ, రైతులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/గుండాల;** విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్తంగా జూలై 10వ తేదిన రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ గుండాల మండల అధ్యక్షులు ధార సతీష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 27వేల ప్రభుత్వ పాఠశాలలను 4వేలకు కుదించాలనే ఆలోచనను విరమించుకోవాలని, విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని వెంటనే నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందించాలని, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి, అక్షయపాత్ర, ఇస్కాన్, మన్నా వంటి సంస్థలకు కాకుండా మహిళా సంఘాల ద్వారానే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఉదయ్, ప్రేమ్‌కుమార్, పరమేష్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్ష సమావేశం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ డివిజనల్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఆర్డీఓ ఎస్. రమణా రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధుల కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో క్షేత్రస్థాయిలో కొంతమంది బీఎల్ఓలు ఓటర్ల సవరణ ఫారాలను సరిగ్గా పూరించడం లేదని రాజకీయ పార్టీల నాయకులు ఆర్డీఓ రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందిస్తూ రాయడం రాని బీఎల్ఓల స్థానంలో సూపర్‌వైజర్ల ద్వారా పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆమోదించిన బూత్ లెవెల్ ఏజెంట్లను ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ప్రతి 200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోందని, ప్రజలకు ఇబ్బంది లేకుండా బూత్‌ల ఏర్పాటుకు నాయకులు తమ సలహాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో అధికారులతో పాటు నియోజకవర్గంలోని అన్ని పార్టీల కీలక నేతలు పాల్గొన్నారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నాగమణి, కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, బిఆర్ఎస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంతరెడ్డి అశోక్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి, ప్రముఖ నాయకులు డి. నారాయణరెడ్డి, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్, టీజెఎస్ నాయకులు క్రాంతికుమార్, బిఎస్పి నాయకులు దినేష్, ఎస్కె. గాలిబ్ పాల్గొని ఓటర్ల నమోదు, బూత్‌ల రేషనలైజేషన్‌పై తమ పార్టీల తరపున అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# 10న విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/చండూరు:** ఈ నెల 10వ తేదీన వామ పక్ష విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు లెనిన్ పిలుపునిచ్చారు. బుదవారం ఆయన చండూరులో విద్యార్థి సంఘం నాయకులతో కలిసి బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పదివేల కోట్ల స్కాలర్షిప్స్ , ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇంత వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో యూనిఫామ్స్ , పాఠ్య పుస్తకాలు అందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఖాళీగా ఉన్న డిఈఓ ,ఎంఈఓ ,డైట్ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగ సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి మర్చుకోకుంటే భవిష్యత్తులో విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ జూలై 10న తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చండూరు మండల నాయకులు ఇరిగి ప్రవీన్ , పల్లె రాజు, పల్లె చరణ్ , జక్కలి రోహిత్ , గడ్డం నవీన్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం /నల్లగొండ(కనగల్) :**మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావోబేటీ పడావో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.బాలికల భద్రత, విద్య, సాధికారతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది సీహెచ్.శ్రీదేవి విద్యార్థులు,విద్యార్థినులకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా ఆన్‌లైన్ భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,బాలల రక్షణ, పోక్సో చట్టం ద్వారా పిల్లలకు కల్పించిన రక్షణ,బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలికల విద్య యొక్క ప్రాముఖ్యత, మహిళల సాధికారత వంటి అంశాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100,మహిళల హెల్ప్‌లైన్ 181 తదితర అత్యవసర సేవల నంబర్ల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా కోఆర్డినేటర్ నళిని, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎస్సైకి సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ గోపాతి ని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల పట్ల ప్రజల సమస్యల పట్ల సానుకూల పరిష్కారం కోసం తమరు సహకరించాలని కోరారు. అనంతరం ఎస్ఐ స్పందించి మాట్లాడుతూ ప్రజల ఏ సమస్యలైన శాంతియుతంగా మాట్లాడి పరిష్కరించుకోవాలని దానికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. సన్మానించిన వారిలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కూనూరు కృష్ణ గౌడ్, సిపిఐ నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేష్ గౌడ్, ఏఐటియుసి మండల అధ్యక్షులు బత్తుల సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డికి పలువురు నివాళులు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని కొమ్మిడి నర్సింహారెడ్డి స్వగృహానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేరుకుని, మాజీ మంత్రి జానారెడ్డితో కలిసి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కొమ్మిడి నర్సింహారెడ్డి అంతిమ యాత్రలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పాడె మోసి మాజీ ఎమ్మెల్యేకు తుది వీడ్కోలు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాల మధ్య వారి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొమ్మిడి నర్సింహారెడ్డి ప్రజలకు నీతి, నిజాయితీ, నిబద్ధతతో సేవలందించిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ జానారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అధికార లాంచనాలతో నరసింహారెడ్డి అంత్యక్రియలు**

బొమ్మిడి నరసింహారెడ్డి అంతిమ సంస్కరణలు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జేసీ వెంక రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ లాంఛనాలతో దేహంపై జాతీయ జెండా ఆవిష్కరించి ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు వారు ఐదు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపారు. పార్థివ దేహానికి నరసింహా రెడ్డి కుమారుడు నిప్పు అంటించాడు.

**నరసింహారెడ్డి సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు కొమ్మిడి నరసింహారెడ్డి చేసిన సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించిన నరసింహా రెడ్డి కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఆయన మృతి దేహం పై పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారి. ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యులు రమేష్, మండల కార్యదర్శి కాశపాక దయాకర్, గొలనుకొండ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్యామ్ గౌడ్

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ఫోటోల శ్యామ్ గౌడ్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. శివ కుమార్ 12 మంది డైరెక్టర్లతో పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తామని చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, గండు బసవయ్య యాదవ్, అంబెపు బాలరాజ్, బానోత్ వినోద్ నాయక్, శ్రీశైలం గౌడ్‌పాల్గొన్నారు.



# జన హృదయనేత వైఎస్ఆర్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పట్టణంలోని వాణిజ్య భవన్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్ఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీఉల్లా పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదల సంక్షేమమే ఊపిరిగా పాలన సాగించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ 77వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు కేంద్రాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వర్కింగ్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని తుంగపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. గ్రామానికి చెందిన కాం గ్రెస్ ముఖ్య నేతలు వైఎస్ఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు సమర్పించి అంజలి ఘటించారు.



**ప్రజాపక్షం/మునగాల:** మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వైస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలే సామ్యేలు, బచ్చు అశోక్, చింతకాయల ఉపేందర్, ఉప సర్పంచ్ వెంకటట్, బుచ్చిపాపయ్య, కాసర్ల బోస్, వేనేపల్లి వీర



బాబు, విజయ్, శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంటు వేణు, యూత్ అధ్యక్షులు దాములూరి మురళి, కొల్లు సుబ్బారావు, మేళ్లచెరువు బిక్షం, కనకయ్య, శ్రీను, కుటుంబరావు, వెంకటేశ్వర్లు, ధనమూర్తి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందికొండ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత ప్రజానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను నాగార్జునసాగర్‌లో వైఎస్సార్ అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సుభాష్ సెంటర్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్,డిసిసి సెక్రెటరీ కొత్తపల్లి అబ్రహం కుమార్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్, వనం చంద్రశేఖర్,సాల్వేర్ అశోక్, సాలయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని బుధవారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో ఆపార్టీ టౌన్ అధ్యక్షుడు లింగాల వెంకన్న, సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి,చౌగోని శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ గాజుల సుకన్య,మట్టపల్లి వీరు, పోతుల రవి,గడ్డం స్వామి,లక్ష్మణ్,వేమూరుపు నరసింహులు,గోలి పద్మ,శిగ శీను,గుండ్లపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్‌తో పేదల సంక్షేమ రారాజు ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ అన్నారు. బుధవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పట్టణంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గౌస్ కొండ సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్, పడాల సతీష్ చారి, బద్దం రాజేశ్వర్ గౌడ్, కేసారం సురేందర్ రెడ్డి, గుత్తి బాలశంకర్, శాపాక శంకర్, రేవెల్లి యాదగిరి కార్యక్రమంలో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోతె :** ప్రజా హృదయాలను గెలుచుకున్న జననేత, గొప్ప నాయకుడు వైఎస్ఆర్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.ఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పుల్లారావు, మధుసూదన్ రెడ్డి, లింగయ్య, విక్రమ్‌మూర్తి పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్‌పి నీటిని విడుదల చేయాలంటూ నిరసన

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఎస్ఆర్ఎస్‌పి నీటిని విడుదల చేయాలంటూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎస్‌పి కాల్వలో నిలబడి బుధవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్, మాజీ జడ్‌పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్ళు ఇవ్వాలని



## సర్వోత్తమ్‌ను కలిసిన రాచకొండ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆర్యవైశ్య పట్టణ పొలిటికల్ చైర్మన్‌గా రాచకొండ శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా మొరిశెట్టి లక్ష్మాది ఆధ్వర్యంలో బుధవారం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు కప్పి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న పార్టీ కార్యక్రమాలు, ప్రజాసమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ వంటి అంశాలపై ఆర్యవైశ్యులతో చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతోపాటు ఆర్యవైశ్యులకు ప్రాధాన్యం కల్పిస్తూ ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు బెల్ల శ్రీనివాస్, సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఉప్పల సత్యనారాయణ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ శిభిరం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** క్షయవ్యాధి నిర్ధారణ శిభిరంలో కావల్సిన పరీక్షలు చేయడం జరుగుతుందని కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పద్మ తెలిపారు. బుధవారం మండలంలోని లింగగిరి పిహెచ్‌సి పరిధిలోని అమరవరం సబ్ సెంటర్ నందు ఏసిఎఫ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య సివిల్ కార్యక్రమంలో భాగంగా ఎక్స్‌రే క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపు నందు 60 సంవత్సరాలకు పైబడిన మధుమేహం వ్యాధి లక్షణాలు, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నటువంటి వారు గత ఐదు సంవత్సరాలుగా క్షయ పేషంట్లను గుర్తించి సూర్యాపేటకు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంటి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, నిర్మల, ఉదయగిరి శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు స్వరూప, ధనమ్మ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. బుధవారం పట్టణంలోని గోవిందాపురం 8వ వార్డులోని ఎస్‌సి కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ సమగ్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు. అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సహాయ సహకారాలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్, గొట్టెముక్కల రాములు, దాసరి పున్నయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చట్టానికి లోబడి నడుచుకోవాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** పోలీస్ ప్రజాభరోసా కార్యక్రమంలో భాగంగా అర్వపల్లి పోలీసుల ఆధ్వర్యంలో సెంటర్ నందు ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్ హాజరై పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన కల్పించడానికి ప్రజాభరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తాగాదాలు, గొడవలు పెట్టుకోవద్దని, సమస్యల ఉంటే చట్టపరిధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. నేరాలకు పాల్పడితే కేసులు నమోదు చేయడం, బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎస్ఐ మధు, సిబ్బంది పాల్గొన్నారు.